క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ప్రతినిధులు

రామగుండం: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజినీర్స్ అసోసియేషన్ (టీఈఈఏ) ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను సన్మానించారు. టీఈఈఏ బ్రాంచి కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ, రామగుండంలో నూతనంగా 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం స్థాపనలో జెన్‌కో సంస్థకు భాగస్వామ్యం కల్పించి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యేను స్థానికులు తరతరాలుగా గుర్తుంచుకుంటారన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు సత్యం, సమీర్, ఖాజా, కవి, అశోక్, రాములు, రమేశ్‌బాబు ఉన్నారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్యపరీక్షలు



శిబిరం పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు పీహెచ్‌సీ వైద్యురాలు మమత వైద్యపరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, కమిషనర్ వెంకటేశ్ శిబిరాన్ని పర్యవేక్షించారు. వైద్యసిబ్బంది మమత, నిర్మల, అభిషేక్ ఉన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లి మండల పరిషత్ పాఠశాలలో పదోన్నతిపై బదిలీ అయిన ఉపాధ్యాయులు పావని కొత్తపల్లి, రాజమౌళి, విద్యాసాగర్, జ్యోత్స్నను గురువారం రామగుండం ఎంఈవో రాజయ్య సన్మానించారు. పాఠశాల హెచ్‌ఎం అనుమాల లక్ష్మీనారాయణ, కమలాకర్‌రావు, బొప్ప శ్రీనివాస్, తడబోయిన రాములు, రేణుక, రాజమౌళి, రజిత, రమేశ్, కుమార్ పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ టీచర్లకు అభినందనలు

ధర్మారం: మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ధర్మారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మన్నె దీనా, ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అంజయ్య, ఖిలావనపర్తి ఉపాధ్యాయుడు సిద్ది రాములు, పత్తిపాక ఉపాధ్యాయురాలు అరుణ, శ్రీలత ఉన్నారు. గురువారం సాయంత్రం మండల విద్యాధికారి ఛాయదేవి మండల విద్యావనరుల కేంద్రంలో అభినందించారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి



మొక్క నాటుతున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

సుల్తానాబాద్: మొక్కలు నాటడమే కాదు సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని లయన్స్ క్లబ్ ప్రతినిధి బృందం సభ్యులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో గురువారం 320జి పూర్వ జిల్లా గవర్నర్లు హన్మాండ్ల రాజిరెడ్డి, అనంతుల శివప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్థానిక వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలో చిన్నారులకు అన్న వితరణ చేశారు. అనంతరం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 50 పూలు, పండ్ల మొక్కలు నాటారు. క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్‌కుమార్, జిల్లా కో–ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, దీకొండ భూమేశ్ కుమార్, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, పల్లా శరత్ కుమార్, సతీశ్, వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

సమష్టి కృషితో సంఘం అభివృద్ధి

జూలపల్లి: సమష్టి కృషితో సంఘాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని జిల్లా సహకారం సూపరింటెండెంట్ కోరె శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి కమ్యూనిటీ భవనంలో సంఘం అభివృద్ధి, గొర్రెలకు సీజనల్ వ్యాధులపై సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. గొర్రెల పెంపకందారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, మండల పశువైద్యాధికారి అత్తారోద్దీన్, పెంపకందారుల క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఆడిటర్ ప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, సభ్యులు ఐలయ్య, మల్లేశం, కనుకయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..



జ్యోతినగర్: జెడ్పీ హైస్కూల్‌లో..



మంథని: సన్మానిస్తున్న ఆర్టీసీ మంథని డిపో మేనేజర్

ఉపాధ్యాయ దినోత్సవం

పెద్దపల్లిరూరల్/మంథని/కమాన్‌పూర్/ఎలిగేడు/రామగిరి/పాలకుర్తి/రామగుండం/జ్యోతినగర్/ఫెర్టిలైజర్‌సిటీ/సుల్తానాబాద్‌రూరల్/ఓదెల/సుల్తానాబాద్/గోదావరిఖనిటౌన్: పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



గోదావరిఖనిటౌన్: కార్యక్రమంలో అధ్యాపకులు



రామగిరి: కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో..



ఓదెల: బాయమ్మపల్లెలో..



ముత్తారం: ధర్యపూర్ మోడల్ స్కూల్‌లో..



సుల్తానాబాద్‌రూరల్: ప్రిన్సిపాల్‌కు సన్మానం



సుల్తానాబాద్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



ఫెర్టిలైజర్‌సిటీ: సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఎలిగేడు: సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది



ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

జ్యోతినగర్: సమాజంలో అత్యుత్తమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని విశ్వభారతి విద్యాసంస్థలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ ఎమ్మెల్యేను సన్మానించారు. హెచ్‌ఎం తిరుపతిగౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, సెయింట్ జోసెఫ్ స్కూల్ హెచ్‌ఎం జోసెఫ్, ఆశలత మేడం, సీనియర్ టీచర్లు జగన్, మధుకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించండి

రామగిరి: సింగరేణి సంస్థ పరిధిలో విస్తరించి ఉన్న ప్రైవేట్ ఓబీ కంపెనీల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య డిమాండ్ చేశారు. సెంటనరీకాలనీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఓబీ కంపెనీల్లో శ్రమ దోపిడీకి గురి చేస్తూ వివిధ రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకొచ్చి పనులు నిర్వహించడం విరమించుకోవాలన్నారు. స్థానికేతరులను తొలిగించి స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, లేని పక్షంలో ప్రైవేట్ కంపెనీల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ బర్ల శ్రీనివాస్, నాయకులు ఆరెల్లి కొమురయ్య, ముస్త్యాల శ్రీనివాస్, కాటం సత్యం, మోత్కూరి అవినాష్, శ్రీనివాసాచారి, గొట్టిముక్కుల మల్లేశ్, సిద్దం రాంనారాయణ, గాజుల భూమయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆలయ భూమిని కాపాడండి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో శివాలయ నిర్మాణం కోసం కొనుగోలు చేసుకున్న భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని వారి నుంచి భూమిని కాపాడాలని గ్రామస్తులు తహసీల్దార్ రాజ్‌కుమార్‌ను కోరారు. గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి కనకయ్య, రమణారెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, విశ్వనాథం, రాజమౌళి, బొజ్జ సులోచన తదితరులు గురువారం వినతిపత్రం అందించారు. గ్రామస్తులంతా ఊళ్లో ఆలయ నిర్మాణం కోసం సమకూర్చుకున్న భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఆలయ భూమిని కాపాడాలని కోరారు.

వీధికుక్కల బెడద నివారించండి

రామగిరి: మండలంలోని ఆయా గ్రామాల్లో వీధికుక్కల బెడదను అరికట్టాలని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఎంపీడీవో శైలజారాణికి విన్నవించారు. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను గాయపరుస్తున్నాయని, గతంలో అనేక ఘటనలు చోటు చేసుకున్నాయని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువులపై కుక్కలు దాడి చేస్తున్నాయని వివరించారు. కుక్కల బెడద తగ్గించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ముస్త్యాల శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్, కాటం సత్యం, అవినాష్, మల్లేశ్, మురళీకృష్ణ, భూమయ్య పాల్గొన్నారు.

నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఓదెల: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పొత్కపల్లి ఎస్సై జి.అశోక్‌రెడ్డి కోరారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్ ఆయన పొందాలని సూచించారు. మండలపాల వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కృష్ణ

గోదావరిఖని: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గోదావరిఖనికి చెందిన పిడుగు కృష్ణను నియమించారు. ఈమేరకు గురువారం నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్ అందజేశారు. తనపై నమ్మకాన్ని ఉంచి రాష్ట్ర స్థాయిలో నియామకం చేసిన పార్టీ నాయకులు, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

● **యాదవ చారిటబుల్ ట్రస్టు చేయూత**

ధర్మారం: మండలంలోని సాయంపేటకు చెందిన ఆవుల ఓదెలుయాదవ్ దుబాయ్‌లో చనిపోయాడు. కాగా యాదవ చారిటబుల్ ట్రస్టు సహాయనిధి నుంచి రూ.16,400 విలువ గల చెక్కును గురువారం మృతుడి భార్య ఆవుల రమాదేవికి యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ చేతుల మీదుగా అందించారు. ట్రస్టు చైర్మన్ మారం తిరుపతి, గొర్రె కాపరుల సంఘం మండల అధ్యక్షుడు జంగ మహేందర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, మాజీ సర్పంచు మల్లెత్తుల శ్రీనివాస్, గెల్లు శేఖర్‌యాదవ్, మాజీ ఉపసర్పంచు ఆవుల లత, నాయకులు నల్గేటి గట్టయ్య, కూకట్ల ఓదెలు, బొలిశెట్టి రాజిరెడ్డి, గాదేటి శంకరయ్య, భూమయ్య పాల్గొన్నారు.

● **అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్**

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం–1లో గురువారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ మండల సూపర్‌వైజర్ విజయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 0 నుంచి 5ఏళ్ల లోపు పిల్లల ఎత్తు, బరువును పరిశీలించారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారుల తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్త రామలక్ష్మి, ఏఎన్‌ఎం సరిత, కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

● **చిన్నారులకు వైద్య పరీక్షలు**

జూలపల్లి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–4లో గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్య సంబంధిత వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. పర్యవేక్షణతో కూడిన అనుబంధ ఆహార కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఎత్తు, బరువు, పెరుగుదల, పరీక్షలు, పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి బాలామృతం, అల్బెండజోల్, విటమిన్ ఎ మాత్రలు పంపిణీ చేశారు. హెచ్‌వీ వసంత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, టీచర్ సత్యవ్రత, ఏఎన్‌ఎం విజయ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **పరామర్శ**

ధర్మారం: ఇటీవల సిద్దిపేట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాడే సూర్యనారాయణను గురువారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య, నాయకులు దేవి జనార్ధన్, ఓరం చిరంజీవి, కరాటే వేణు, దేవి లావణ్య, ఎండీ హఫీజ్, ఎల్లయ్య, ఎండీ అష్కు ఉన్నారు.

● **సీఈఆర్ క్లబ్ సెక్రటరీగా బెల్లం శ్రీనివాస్**

రామగిరి: ఆర్జీ–3 డివిజన్ పరిధిలోని సెంటనరీకాలనీ సీఈఆర్ క్లబ్ సెక్రటరీగా బెల్లం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో సివిల్ డిపార్ట్‌మెంట్ విభాగంలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను గురువారం సింగరేణి యాజమాన్యం సెక్రటరీగా నియమించింది. సెక్రటరీగా నియామకంపై జీఎం కార్యాలయ సిబ్బంది, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

● **నేడు చెక్కుల పంపిణీ**

జ్యోతినగర్: రామగుండం మండలంలో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రామగుండం తహసీల్దార్ కుమారస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరగనున్న చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొంటారని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఉదయం 10గంటలకు క్యాంపు కార్యాలయానికి రావాలని కోరారు.

● **గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా రాజిరెడ్డి**

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా దావు రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గణేశ్ ఉత్సవ కమిటీని గురువారం ప్రకటించారు. అధ్యక్షుడిగా దావు రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు, సలహాదారులుగా ముత్యాల బాలయ్య, మూకిరి రాజుతో పాటు 9 మంది ఉపాధ్యక్షులు, 8మంది ప్రధాన కార్యదర్శులు, 21మంది కార్యదర్శులు, 9మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

● **ఖనిలో గణేశ్ ఉత్సవ కమిటీ ఎన్నిక**

గోదావరిఖనిటౌన్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులను గురువారం స్థానిక వీహెచ్‌పీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కురుమ సతీశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆరెల్లి జలంధర్‌గౌడ్, కోశాధికారిగా వారిపల్లి చక్రపాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీహెచ్‌పీ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

● **మృతుల కుటుంబాలకు పరామర్శ**

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లికి చెందిన తాడవేని శంకరయ్య, తోడేటి సారయ్య కుటుంబాలను గురువారం స్థానిక నాయకులు పరామర్శించారు. శంకరయ్య తల్లి, సారయ్య కుమారుడు లింగమూర్తి ఇటీవల మృతిచెందారు. కాగా నాయకులు వారి ఇంటికి వెళ్లి తమ సంతాపాన్ని ప్రకటించారు. గౌడసంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు 50కేజీల చొప్పున బియ్యం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధికారి ప్రతినిధి కొమురయ్య, సతీశ్‌గౌడ్, కుమార్ యాదవ్, హుస్సేన్, రవి పాల్గొన్నారు.

● **నేడు మట్టి వినాయక ప్రతిమల పంపిణీ**

సుల్తానాబాద్: మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తుమ్మ రాజ్‌కుమార్ తెలిపారు.

● **వాహనాల తనిఖీ**

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొత్కపల్లి, శానగొండ గ్రామాల్లో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలను గురువారం తనిఖీ చేశారు. ఆయా గ్రామాల నుంచి జమ్మికుంట, సుల్తానాబాద్ వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి లైసెన్స్ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.



పాలకుర్తి: బసంత్‌నగర్ నుంచి పాలకుర్తి మండల కేంద్రం మీదుగా ఈసాలతక్కళ్లపల్లికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. దీంతో రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బసంత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రహదారి అధ్వానం మారింది. గురువారం ఈసాలతక్కళ్లపల్లికి చెందిన ఆటోడ్రైవర్ శంకర్ దస్తు, కంకరతో పాలకుర్తి గ్రామ శివారులో ప్రధాన రహదారిపై గల కొన్ని గుంతలను పూడ్చివేశాడు. గుంతలమూలంగా ఆటోలు రిపేర్లు అవుతున్నాయని ఆటోడ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు స్పందించి రహదారిపై గుంతలు పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 97053 46608

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సమాజంలో గురువుల పాత్ర కీలకం



అధ్యాపకులతో పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు

గోదావరిఖని: సమర్థవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమని ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు పేర్కొన్నారు. స్థానిక సెక్టార్–2 సింగరేణి హైస్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి, జ్ఞాపికలు బహూకరించారు. హెచ్‌ఎం శ్రీనివాసు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న పర్సనల్ మేనేజర్ అనిల్‌కుమార్

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

యైటింక్లయిన్‌కాలనీ: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఆర్జీ–2 ఏరియా డీజీఎం పర్సనల్ మేనేజర్ అనిల్‌కుమార్ అన్నారు. యైటింక్లయిన్ కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్‌ఎం సుందర్‌రావు పాల్గొన్నారు.

కార్మికుల కోసం శ్రమించిన గొప్పనేత కొమురయ్య

గోదావరిఖని: కార్మికుల సమస్యల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన గొప్పనేత మనుబోతుల కొమురయ్య అని ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, కె.స్వామి అన్నారు. ఆయన వర్ధంతిని గురువారం ఏరియాలోని అన్ని గనులపై నిర్వహించారు. నాయకులు సంకె అశోక్, మాదన మహేశ్, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్‌రెడ్డి, బోగ సతీశ్ బాబు, గండి ప్రసాద్, సాయన్న పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో..

ఏఐటీయూసీ నేత కొమురయ్య వర్ధంతిని ఆర్జీ–2 ఏరియాలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాశ్, రాజరత్నం, అన్నారావు, శ్యాంసన్, సాంబశివరావు, బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కొమురయ్య సేవలు చిరస్మరణీయం

రామగిరి: మానుబోతుల కొమురయ్య సేవలు చిరస్మరణీయమని ఏఐటీయూసీ ఆర్జీ–3 బ్రాంచ్ సెక్రటరీ రామచంద్రారెడ్డి అన్నారు. ఆర్జీ–3 పరిధిలోని ఆయా గనుల్లో గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఏఐటీయూసీ ఆర్జీ–3 బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ రావు, నాయకులు మల్లేశ్, గంగాధర్, రాజేశ్ కుమార్, వెంకటస్వామి, సంపత్, పోశం, సదానందం పాల్గొన్నారు.

గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కొనసాగించాలి



విన్నవిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో కౌన్సెలర్లుగా పార్ట్‌టైం, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని తొలగించడం అన్యాయమని టీపీఎఫ్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అన్నారు. గురువారం పేరెంట్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతిపత్రం అందించి న్యాయం చేయాలని కోరారు. నాయకులు మూర్తి, మహేశ్, కుమార్, రాజేందర్, దాసరి భాస్కర్, శ్రీనివాస్, అరవింద్, సురేశ్, రమేశ్, రవీందర్, ఆనంద్ ఉన్నారు.

వరాన్నికి కూలిన ఇల్లు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన పోతరవేన సదయ్యకు చెందిన ఇల్లు గురువారం కూలింది. నిరుపేద కుటుంబానికి చెందిన సదయ్యకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని, ఆర్థికసాయం అందించాలని మాజీ సర్పంచు దాసరి లావణ్య, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం



సత్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారులను గెలిపించి సత్తా చాటుదామని పెద్దపల్లి అసెంబ్లీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి పోచం అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ శ్రేణులతో సమావేశమై సభ్యత్వ నమోదుపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనను సత్కరించారు. జిల్లాలో లక్షా20వేల సభ్యత్వ నమోదు లక్ష్యంగా ఎంచుకోగా అందులో పెద్దపల్లి అసెంబ్లీ స్థానం నుంచి 50వేల సభ్యత్వ నమోదు చేస్తామన్నారు. ప్రతీ బూతులో 200కు తగ్గకుండా సభ్యత్వ నమోదు జరగాలని సూచించారు. నాయకులు మల్లారెడ్డి, సంతోష్, రాజేశ్వర్‌రావు, రాజం మహంత, లక్ష్మణ్, మేకల శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీకాంత్, రమేశ్, శ్రీధర్, హరీశ్ ఉన్నారు.

ఇసుక వేలం కోసం అనుమతి ఇవ్వండి

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని మినీ కలెక్టరేట్ పరిసరాలు ఇసుకతో నిండిపోవడంతో వేలం వేయడానికి అనుమతి ఇవ్వాలని కలెక్టర్ అనుమతి కోసం తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి లేఖ రాశారు. సుమారు 50 నుంచి 100 ట్రాక్టర్ల ఇసుక ఉంటుందని ఆయన తెలిపారు.